జోక్ బాక్స్

-జ్యేష్ఠ

''రోజా మందు కొట్టగలిగిన వాడు మందు భాగ్యుడు. ఆ స్తోమత లేని వాడు మందభాగ్యుడు. హెహెహె'' అని నవ్వాడు సాయిరాం. వాడెప్పుడూ జోక్స్ వేస్తూనే ఉంటాడు కాని మద్య సాన్నిధ్యంలోనే పరిపూర్ణత్వం. వాడి చమక్కులకి సీసాలు బద్దలవుతాయి.

''అదే మరోలా చెప్పాలంటే ఎంత కర్కోటకుడి హృదయమైనా బాటిల్ సాయంతో స్నేహపు బాటలు వేస్తుంది'' అన్నాడు ఇస్మాయిల్.

''మందు లేని దేవుడు మనిషికెందుకో మందిచ్చాడు'' అని రాగయుక్తంగా ఆత్రేయ పాటకి పేరడీ కట్టాడు బుజ్జి.

తన ఇంట్లో ఈ పార్టీ (సాయిరాం మాటల్లో హవుస్ హార్మింగ్ పార్టీ) ఎరేంజ్ చేసిన బుచ్చిరాజు మాత్రం సీలు తియ్యని విస్కీ సీసాలా నిశ్చలంగా కూర్చున్నాడు.

'ఎవరెన్ని జోకులేసినా నన్నంటవు' అన్నట్లు డిమ్‌గా చూస్తూ మధ్యమధ్య వంటింట్లోకెళ్ళి ఐస్ క్యూబ్‌లు, చిప్స్ వగైరాలు తెచ్చి పడేస్తున్నాడు. అదేదో యోగసాధన అన్నట్లు గంభీరంగా మొహం పెట్టి తన గ్లాస్ ఖాళీ చేస్తున్నాడు.

మూడు పెగ్గులు దాటి మూడ్స్‌లో కొచ్చింది పార్టీ.

''నవ్వని వా డజ్ఞుండగు
నవ్వినచో నాపరాతి మొహాలు సైతం
పువ్వుల వలె ఫుల్‌ఫిల్ ఐ
ఫుల్ బాటిల్ పగిది పాడు కదరా సుమతీ!'' అని పద్యం కట్టాడు గోవింద రావు.

''వా డసలే కుకవి, మందు సందులో కుక్క మొరిగాడంటే కరిచినట్లే. నవ్వరా బుచ్చి శ్రేష్ఠ! ఇప్పుడైనా నవ్వక తప్పదు'' అని బుచ్చిరాజుని బతిమాలాను నేను.

''నేన్నవ్వను'' అని వాడి తరఫున ఎప్లైబాక్ చెప్పాడు బుజ్జి.

బుచ్చిరాజు నవ్వలేదు. నిశ్శబ్దంగా గ్లాసులు నింపుతున్నాడు. ఎందుకో నా నిషా నిమిషాల్లో దిగిపోయింది. బుచ్చిరాజు నా బాల్య స్నేహితుడు - మందు పేరు వినని రోజుల్నించీ.

చిన్నప్పుడు బుచ్చిరాజు నా అభిమాన కవి. ఎప్పుడూ కవిత్వం ఆలోచిస్తూ కవిత్వమే మాట్లాడుతూ అందర్నీ అటు లాగేసేవాడు. కాలేజీ రోజుల్లో రాయడమూ మొదలెట్టాడు. తరవాత వాడికి చాలా మంచి జాబ్ దొరికింది. అంతకంటే మంచి పెళ్ళాం కూడా దొరికింది. ఆమె పేరు సుందరమ్మ (పెళ్ళి శుభలేఖల్లో 'కవిత' అని వేశారు. అది వేరే సంగతి)

ఆ తర్వాత ఉద్యోగాలు వాణ్ణి ఓవేపూ, నన్నో వేపూ విసిరేశాయి. అయిదారేళ్ళ తర్వాత మళ్ళీ ఈ ఊళ్ళో చేరాం. నాలుగు నెలల్లో పదమూడు పార్టీలు గడిచాయి. ఇన్నాళ్ళలోనూ వాడు నవ్వగా చూడాలనే నా ముచ్చట తీరలేదు.

బుచ్చిరాజుది చాలా తిరుగుబోతు జాబ్. మరేం లేదు కంపెనీ కారులో హాయిగా తిరగచ్చు. తరచూ మా ఇంటికి వస్తూండేవాడు. పార్టీలకు తీసుకెళ్ళేవాడు. కవిత, గిరిజ (మా ఆవిడ) చాలా ఫ్రెండ్సైపోయారు.

ఓ రోజు వాడి కూతురు పుట్టిన రోజుని భోజనానికి వెళ్ళి వస్తుంటే ''మీ ఫ్రెండేమిటి కుహనా విప్లవ కవిలా గ్రిమ్‌గా ఉంటాడు. ఎప్పుడూ నవ్వడేం కాశీలో వదిలేశాడా'' అంది గిరిజ.

నేను ఏం చెప్పాలో తెలీక ''హు'' అన్నాను.

''పెద్ద పెద్ద ఆఫీసర్లకి, ముఖ్యంగా ఐ.పి.ఎస్. వాళ్ళకి ఎక్కడ నవ్వాలో, ఎంత నవ్వాలో గవర్నమెంటు రూల్సుంటాయట. నిజమేనా'' అంది మోచేత్తో నా పక్కని పొడిచి.

''కవిత గార్ని అడక్కపోయావా''

''ఇంకా నయం. మీరే చెప్పడం లేదు. ఆవిడ చెబుతుందా''

''మగవాళ్ళంతా ఒక వర్గమని కదూ నీ ఉడుకు! అయితే చెప్తా విను. ఈ వర్గ సమాజంలో ఆర్థిక సంక్షోభంలో సామాజిక స్పృహ ఉన్న వాళ్ళు నవ్వకూడదట. ఈ దోపిడీ వ్యవస్థ మారే దాకా అంతే అన్నాడు బుచ్చి'' అన్నాను సగం సీరియస్‌గా, సగం జోక్‌గా.

''ఏడిశార్లెండి! ఈ దోపిడీ వ్యవస్థలో కంపెనీ ఖర్చు మీద కార్లో ఊరేగచ్చు. గంగా ప్రవాహంలా విస్కీ తాగచ్చు. నవ్వడం మాత్రం నిషేధం. పాపం అతగాణ్ణి చేసుకుని ఏం వేగుతోందో ఆ అమ్మాయి. అతని హోదా, అందం చూసి ఏం కలలు కందో పాపం! అన్నీ ఇగిరిపోయాయి.'' గిరిజ గొంతు రుద్ధమైంది.

ఈ హఠాత్పరిణామానికి నేను ఉలిక్కి పడ్డాను. రిక్షావాలా కూడా వెనక్కి తిరిగి ఓదార్పుగా ఓ చూపు విసిరి స్పీడు పెంచాడు.

ఆ రాత్రి నాకు చాలాసేపు నిద్ర పట్టలేదు.

కవిత సమస్య ఏమిటో తెల్లని రంగు, సన్నని నడుము, వైన్‌గ్లాస్ మొహం. ఎప్పుడూ ఆశ్చర్యంగా చూస్తున్నట్టు విప్పారిన కళ్ళు.

***

''కళ్ళజోడు పెట్టుకుంటే నప్పదుట.'' ఉతికి ఆరేసిన దుప్పట్లు చంకన పెట్టుకుని వస్తూ అంది గిరిజ.

''ఎవరు''

''మీ ఫ్రెండ్ గారి పెళ్ళాం.''

''అయితే శాస్త్రి గారి దగ్గరకు తీసుకెళ్ళు. ఆయన కళ్ళని బాగు చేసే



దిగ్దంతులు

అదిహైదరాబాదు రవీంద్రభారతి- దిగ్గంతులంతా చేరారు. గిడుగు సీతాపతి గారు, విశ్వనాథ, కృష్ణశాస్త్రి వగైరాలంతా. భాష వాదంపై చర్చ సాగుతోంది. ఏ దేశంలో అయినా ఏ కాలంలో అయినా ప్రజలకు అందుబాటులో వుండాలి ఏ వస్తువైనా- అని పెద్దలు ప్రతిపాదించారు. ''వంద రూపాయల కంటే తక్కువ వెలకు ఏ వస్తువూ దొరకదు'' అవి ఎక్కడా వుండకూడదు. సామాన్యుడి కోసం ఒక రూపాయి వస్తువు కూడా వుండి తీరాలి. అలాగే భాష కూడా! పండిత భాష వుంటే వుండవచ్చు కానీ ప్రజలకు అందుబాటులో వుండే సామాన్య భాష కూడా వుండాలన్నారు- వేదుల వారు. మాటా మంచీ లేకుండా కూచున్న కృష్ణశాస్త్రి గారిని ''మీరేమీ మాట్లాడరేం'' అన్నారెవరో. వెంటనే కృష్ణశాస్త్రి గారు ''వారంతా దిగ్గంతులు కదా వాళ్ళతో మనమేం మాట్లాడుతాం'' అన్నారు. (దిగ్దంతులు అంటే దంతాలు లేనివారని, ఆ రోజు సభలో వారంతా డెబ్బై పైబడిన వారే!)

ఎక్సర్‌సైజులేవో నేర్పుతున్నారుట. నవ్వడం నేర్పే ఎక్సర్ సైజులు కూడా నేర్పుతారేమో. బుచ్చిగాణ్ణి కూడా బాగు చేయచ్చు.''

ఆ తర్వాత మూడో రోజనుకుంటాను బుచ్చిరాజు కారులో ఇంటికొచ్చిన గిరిజ చేతిలో ఓ పుస్తకం ఉంది. దాన్ని నా ఒళ్ళో పడేసి కుర్చీలో కూర్చుందామె.

నేను చదువుతున్న పేపర్లోంచి తొంగి చూసి ''ఏమిటా బుక్కు 'బెటర్‌నైట్ విథౌట్‌గ్లాసెస్' కదూ.'' గ్లాసెస్ అంటే మందు గ్లాసులు తాగక్కర్లేకుండానే మెరుగైన రాత్రి అని అర్థం! బాగుంది. ఇదెక్కడ దొరికింది నీకు'' అన్నాను జోక్‌గా.

''అయితే మీ కళ్ళు పరీక్ష చేయంచుకోండి. బెటర్ నైట్ కాదు స్వామి బెటర్ సైట్. అంటే చూపు. కళ్ళజోడు లేకుండా మెరుగవుతుందిట. శాస్త్రిగారు ఇచ్చారు. కవితతో పాటు నాకూనూ.''

''నీకెందుకు మధ్యని''

''మీ కిమ్మని. మీకు దృష్టి దోషం ఉందిట. జ్వరానికి మందు కావాలన్నా సారాయి గుర్తొస్తుందిట మీకు. మీ మగాళ్ళంతా ఆడవాళ్ళని కేవలం ఆటబొమ్మలా చూస్తారని. అదీ అసలు దృష్టి దోషం'' అని ఓ చురక వేసింది మా ఆవిడ.

''తప్పేముంది! మహాకవి పర్మిషన్ ఉంది ఈ దృష్టికి. 'అందాల బొమ్మతో ఆటాడవా' అనే పాట ఆయనే రాశారు.''

వినకుండా గిరిజ ఇంట్లోకి పారిపోయినా నేను పాట ఆపలేదు. ''అందాల బొమ్మతో ఆటాడవా/పసైందన ఈ రేయి నీదోయి స్వామీ/కను చేపలై గంతులు వేసే/ మనసు తోటలో మల్లెలు పూసె...'' శ్రీశ్రీగారి శృంగార కవిత.

''ఈ కవితకు ఇజాల కళ్ళజోడు నప్పదు. వస్తువులు అప్పుడప్పుడు

డా. ఎం.వేణుగోపాల్ గారి
స్వశక్తి ఆయుర్వేద ఫార్మశీ
7/307, హోమస్‌పేట, ప్రొద్దుటూరు-516361, ఫోన్: 52151

వారి విశిష్ట ఆయుర్వేద ఔషధములు

1. బొల్లిమందు: శరీరం అంతయూ తెల్లగా మారి, మచ్చలలోని వెంట్రుకలు తెల్లగా మారియున్న, అన్ని రకముల బొల్లి వ్యాధులలో రక్తములో 'మెలనిన్' పదార్థమును పెంచి బొల్లిని బాగుచేయును. రెండు నెలలు పూర్తిగా సేవించి ముందు గుణం గుర్తించండి.

2. రుజ క్యాప్సుల్సు: ఆర్థరైటిస్, అన్ని రకముల కీళ్ళనొప్పులు, పక్షవాతము, పోలియో, వెన్నెముకకు సంబంధించిన వ్యాధులకు 80 రకాల వాత రోగములందు పనిచేయును.

3. శూలశక్తి: కడుపులో మంట, బాధ, గ్యాస్ ట్రబుల్, నిద్రపట్టకపోవుట, మూత్రం చురుకును పోగొట్టి, అల్సర్‌ను బాగుచేయును.

4. జీర్ణశక్తి: పులిత్రేపులు, గ్యాస్ ట్రబుల్, కడుపు ఉబ్బరమును వెంటనే తొలగించి ఆహారమును జీర్ణం చేయును.

5. దివ్యశక్తి, (6) స్వశక్తి లేహ్యం: ఈ రెండు ఔషధములు మీలోని మానసిక శారీరక సందేహములను పోగొట్టి మీలోని స్వశక్తిని నిద్రలేపి లైంగిక సామర్థ్యం పెంచుతాయి.

క్రింద కనపరచిన రెండు రకముల ఔషధములకు డాక్టరు గారితో సంప్రదించండి

1. అస్తమా క్యాప్సుల్సు: అన్ని రుతువులలో వచ్చు దగ్గు, ఆయాసం, ముక్కుదిబ్బడ, తుమ్ములు, అన్ని రకాల అలర్జీలకు మంచి ఔషధము.

2. మూర్ఛ మందు: ముందుగా తెలిసి, తెలియక వచ్చు చాలా దినముల నుండి బాధించు అన్ని రకముల మూర్ఛలకు మంచి మందు. ఈ మందు వాడుట ప్రారంభించినప్పటి నుంచి మూర్ఛ రాదు.

దీపావళి శుభాకాంక్షలు

★ నాటు సారా కోరలకు బలికావద్దు
★ మీ కుటుంబ సభ్యులను నిరాశ్రయులను చేయవద్దు
★ నాటుసారా కాయటం, అమ్మటం, త్రాగటం చట్టరీత్యా నేరం

దీపావళి పండుగ సందర్భముగా
ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఎం. చంద్రశేఖర్‌రెడ్డి
ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్, కడప

కె. వీరన్న A.E.S., ప్రొహిబిషన్ & ఎక్సైజ్
జమ్మలమడుగు సబ్ డివిజన్

ఎస్. కె. రామచంద్రనాయక్ C.I.,
ప్రొహిబిషన్ & ఎక్సైజ్, ప్రొద్దుటూరు

Space Sponsored By:
ప్రొద్దుటూరు వైన్ డీలర్స్ అసోసియేషన్
ప్రొద్దుటూరు



శుక్లాంబరధరం ....?

మహా మహోపాధ్యాయ వేదము వేంకటరాయ శాస్త్రి గారు ఒక సభలో ప్రసంగిస్తూ ''ప్రతి మాటకీ, శ్లోకానికి అర్థమూ, విపరీతార్థమూ కూడా చెప్పవచ్చు. 'శుక్లాంబర ధరం'' అనే శ్లోకానికి గాడిద పరంగా అర్థం చెప్పవచ్చు అన్నారు. ''ఎలాగో చెప్పండి'' అని అడిగాడొకాయన సభ లోంచి.

వెంటనే వేదం వారు- శుక్ల తెల్లనైన అంబర వస్త్రములను ధరం ధరించినదియు అనగా మోయుచున్నట్టిదియు విష్ణు వ్యాపించుచున్నట్టిదియు అనగా ఒకచోట స్థిరముగా వుండక తిరుగునదియు శశివర్ణం బూడిదరంగు కలిగినదియు చతుర్భుజం నాలుగు కాళ్ళు కలదియు ప్రసన్న వదనం దాని ముఖం ఎంత ప్రసన్నము అట్టి దానిని అన్ని విఘ్నములను ఉపశమించుటకు వ్యాపించుచున్నాను'' అని చెప్పారు.

''అయితే విఘ్నం రాకూడదని గాడిదనెందుకండీ ధ్యానించడం'' అని మళ్ళీ అడిగాడు ''అడ్డు రాకుమా అని మా ప్రార్థన'' అన్నారు శాస్త్రిగారు. సభ గొల్లున నవ్వింది. ఆ ప్రాశ్నికుడు మరి నోరెత్తలేదు.

పగలూ, రాత్రీ ఎందుకు సూర్యుడివి సెగలు, చంద్రుడివి పగలు. అన్నం పెట్టే సూర్యుడు విందు, అందం పెట్టే చంద్రుడు మందు.''

ఇవన్నీ వినడానికి గిరిజ లేదు కనుక ఇదే బాణిలో గట్టిగా ఆలోచించాను.

***

''ఎక్సర్ సైజుట. గాడిద గుడ్డు'' అన్నాడు బుచ్చిరాజు. ఆ రోజు మిగతా ఫ్రెండ్స్ (వాళ్ళ లివర్ పుణ్యమా అని) గైరు హాజరు, మేం ఇద్దరమే కూర్చొని తాగుతున్నాం.

''హేవిటీ హంటున్నావు'' మత్తు నటించాను అలాగైనా వాణ్ణి నవ్వించాలని.

వాడా నా ఎత్తులకి లొంగేది! ఏ మాత్రమూ లొంగలేదు. ఎంత క్రైసిస్ వచ్చినా తొణకడు, బెణకడని వాడికి కంపెనీలో పెద్ద పేరుంది. అది ఊరికే వస్తుందా?

''పాదాలు అరడుగు దూరంలో పెట్టి నిలుచోవాలి. నడుంపై భాగం కుడి నుంచి ఎడమకీ, ఎడమ నుంచి కుడికీ గుండ్రంగా తిప్పాలి. చేతులు ఫ్రీగా వదిలేయాలి. కవిత చేస్తోందిలే. అదో పిచ్చి. ఉదయం పావుగంట, సాయంత్రం పావుగంట. ఆ తర్వాత పామింగ్. అర చేతుల్ని దొప్పలా చేసి కళ్ళని కప్పేలా పెట్టి కూర్చోవాలి. స్టుపిడిటీ. అలా చేస్తే కళ్ళ జబ్బులు పోతాయని ఆ శాస్త్రిగారి

దీపావళి శుభాకాంక్షలు

దివ్యకాంతుల దీపావళి
బొమ్మన వస్త్రాల ఆనందరవళి

ఉభయ గోదావరి జిల్లాలలో
అతిపెద్ద వస్త్ర నిలయం

B

బొమ్మన రాజ్‌కుమార్
మెయిన్‌రోడ్, రాజమండ్రి. ఫోన్స్: 463988, 46112

శిల్క్స్ | శారీస్ | డ్రస్‌మెటీరియల్స్ | సూటింగ్స్ | షర్టింగ్స్ | రెడీమేడ్స్

పొగబండి ప్రసంగం

అవి శ్రీ నార్ల వారు కాకినాడలోని పిఠాపురం మహారాజా వారి కాలేజీలో ఇంటర్ మీడియెట్ చదువుతున్న రోజులు. ఏవో సెలవలకు కృష్ణాజిల్లా కవుతరం బయల్దేరారు. సామర్లకోటలో బండి మారిన తర్వాత కొద్దిసేపటికి ఆ రోజు స్నేహలత వర్ధంతి అని జ్ఞాపకం వచ్చింది నార్ల వారికి. అంతకు ముందు కొద్ది రోజుల క్రితమే రాయప్రోలు వారి 'స్నేహలత' కావ్యాన్ని చదివి వుండడం వల్ల అది స్నేహలత ఆత్మాహుతి చేసుకున్న దినమని జ్ఞాపకం వచ్చింది.

వెంటనే నార్ల వారు తను పయనిస్తున్న రైలు పెట్టెలో నిలబడి ఉపన్యాస ధోరణిలో యిలా ప్రారంభించారు. ''అయ్యలారా! అమ్మలారా! ఒకసారి నావైపు తిరగండి, నా మాటలు వినండి. నేను మందుల వ్యాపారిని కాను. పుస్తకాల వ్యాపారిని కాను. నేను భిక్షాన్ని అర్థించడం లేదు. కట్ను పిశాచి బలిగొన్న ఒక బాలిక కష్ట కథను మీకు విన్పించబోతున్నాను. దయచేసి వినండి'' అంటూ రాయప్రోలు వారి స్నేహలత జీవిత గాథను వివరించి, కట్నాలు అడగడం, పుచ్చుకోవడం ఎంత ఘోరమో వివరించారు. కొద్ది క్షణాలు శ్రోతల ముఖాలలో విచారం తొంగిచూసింది. కొందరి కళ్ళు చెమ్మగిల్లినై. ఇంతలో మరో స్టేషను వచ్చింది. వెంటనే యింకో పెట్టెలోకి మారారు. అలా స్నేహలత ఆత్మబలిదాన గాథను బెజవాడ వచ్చేదాక పెట్టెనుంచి పెట్టెకు మారుతూ విన్పించారు. రాయప్రోలు వారి కవితా ప్రభావం తనపై ఎంతగా వుందో చెబుతూ నార్లవారే ఈ సంఘటన చెప్పారు.

ఉవాచ.''

కవిత కళ్ళకి చేసే కసరత్తు ఇది!

''మంచిదేగా'' అన్నాను.

''నీకేం, పైన కూర్చొని ఎన్నైనా చెప్పచ్చు. నాకు అన్నీ పనులకీ అడ్డే ఆవిడ వ్యాయామం, కాఫీ లేటు, భోజనం లేటు, సినిమాలకి టైం లేదు. రాత్రి తొమ్మిది కాకుండా గుర్రుకొట్టి నిద్దరోతోంది.''

''ఇన్నాళ్ళూ నిద్రపట్టేది కాదుగా!''

''మరి నాకు నిద్ర పట్టదుగా, ఆవిడ గుర్రు వింటూ! కృష్ణా రామా అను కోవాలి అర్ధరాత్రి దాకా.''

అప్పుడు ఆరో పెగ్ పూర్తయ్యాక తన వైవాహిక జీవితంలోని కొన్ని చేదు విషయాల్ని మొదటిసారిగా ప్రస్తావించాడు వాడు. ఇంకెవరికీ చెప్పకూడదు వాటిని. నాకు డ్రింక్ గొంతు దిగలేదు. బుచ్చి మాటల ప్రకారం అన్ని పెళ్ళిళ్ళూ ఫెయిల్యూరే.

''నువ్వు కవివి కదురా, ఆమె కవిత! ప్రేమించి పెళ్ళాడేవు...'' అని నేనంటుంటే,

''అదే పొరపాటు ఫస్ట్ అండ్ లాస్ట్ మిస్టేక్. ఈ దేశంలో ఆడవాళ్ళకి ప్రేమ పొందే అర్హత లేదు. వట్టి జడప్రాణులు. వీనస్ విగ్రహానికి చేతుల్లేకుండా నిర్మించాడు - వాడు తెల్లవాడు కనుక. అదే మన శిల్పులైతే చేతులూ, కాళ్ళూ లేకుండా చిత్రించాలి హిందూ స్త్రీని... జడత్వం! ఏ వాంఛలూ ఉండవు వీళ్ళకి.''

నాకు నిషా పూర్తిగా దిగిపోయింది.

''మీ ఆవిడ చిన్నప్పుడు డాన్స్ నేర్చుకుందిట'' అన్నాను.

''అవేం గుర్తు చేయకు బ్రదర్. కవిత కిప్పుడు కాళ్ళు లేవనుకో!'' వాడి ఏడుపు నేను పైకే ఏడిచేశాను.

***

మరో నాలుగు మందు పార్టీలు గడిచాక, ఓ రోజు మధ్యాహ్నం ఫోన్ చేశాడు బుచ్చిరాజు. ముందు పోల్చుకోలేకపోయాను వాడిగొంతుని. సారాగ్లాసులో ఐస్ క్యూబ్ గలగలలా ఉంది.

''ఏమిటోయ్ విశేషం. ఫారిన్ సరుకేమైనా...''

''అదే అనుకో. కాని అది వేరు. నీలాటి వాళ్ళకి దొరికే మందు కాదులే. తప్పకుండా వస్తావుగా సెవెన్ థర్టీ షార్ప్. గిరిజ గారినీ, పిల్లల్నీ కూడా తీసు కురా!'' అని ఫోన్ పెట్టేశాడు వాడు. అంతసేపు ఉబికి వచ్చిన వాడి నవ్వు ఇంకా ఫోన్లో ప్రతి ధ్వనిస్తున్నట్లే ఉంది.

ఆ సాయంత్రం మా పిల్లలకి స్కూల్లో ఆటల పోటీ పెట్టారు. నేనూ, గిరిజా వెళ్ళాం.

ఆటలు చూస్తున్నానే గాని మనసులో ఏదో మూల బుచ్చిరాజు, కవిత మెదులుతూ ఉన్నారు. ఫోన్‌లోని వాడి నవ్వే ముసురుకుంటోంది తల చుట్టూ. పిల్లల మ్యూజికల్ ఛెయిర్స్ ఆట చూస్తుంటే కొత్త కళ్ళతో చూస్తున్నాననిపించిది. బుల్లి బుల్లి పాదాలను విసురుకుంటూ పొట్టి పొట్టి పరుగులు. వాళ్ళ కదలికల్లో ఎందుకంత అందమో అంతుపట్టదు. ఆ నడకలోని అమాయకత్వమో జీవితం అంటే చలనమే కదోయ్ చెవలయ్యా- అని వేదాలు వెక్కిరిస్తూ చెపుతున్న మూగ సందేశమో ప్రాణ శక్తి సృష్టిలో అణువణువైనా అహర్నిశలు చేస్తున్న లాస్యానికి మానవ రూపమో శంకరాభరణ రాగంలో మంజుభార్గవి పెదాల పదనిసలా రాజ్ కపూర్ సినిమాల్లోని శంకర్‌జైకిషన్ ఎకార్డియన్ విరుపులా లేడి పిల్లల పరుగులా ఉడత అమాయకపు దోబూచులా ఏమిటి ఆ చిన్నారి పిల్లల చిట్టి అడుగుల సంకేతం

ఆ తర్వాత అదే ఆటలో టీచర్లు పాల్గొన్నారు. కళ్ళజోళ్ళ వాళ్ళు, కాళ్ళ నొప్పుల వాళ్ళూ, బొజ్జలున్న వాళ్ళూ, తలలు నెరసిన వాళ్ళూ- పాట వస్తున్నంత సేపూ గుండ్రంగా కుర్చీల పక్కని తిరుగుతుంటే అందరూ బాపూ బొమ్మలైపోయినట్లు అందరి వయసూ ఆరేళ్ళే అయినట్లు అందరి మనసులూ జానకి పాటైనట్లు, అందరి ప్రాణం వెన్నెల వెల్లువైనట్లు.

నాకు భరించలేని ఆనందంతో కళ్ళు తడిసిపోయాయి. కాళ్ళు నా వశం తప్పి నేల మీద డోలు వాయించాయి.

ఎలాగో కల పూర్తయింది. తరువాత మీటింగ్, ఉపన్యాసాలు, బహుమతి ప్రదానం. పిల్లలు ఇంకా ఎగురుతూనే ఉన్నారు. వాళ్ళని బుచ్చిరాజు పంపిన కార్లోకి లాగడానికి తాతలు దిగొచ్చారు.

కారులో గిరిజతో చెప్పాను- ''ఇవాళ బుచ్చిగాడు నవ్వాడోయ్.''

''కల లాంటిదే. కాని నవ్వలేని నిజం కంటే నవ్వులున్న కలే నయం. ఆ మాటకొస్తే కలలు మాత్రం నిజం కాదేమిటి పాపం మీ ఫ్రెండు కేమైందో! మతి చలించలేదు కదా'' జాలి నటించింది గిరిజ.

స్కూల్లో గంట క్రితం చూసిన 'మ్యూజికల్ ఛైర్స్' ఆట ఇంకా నా కళ్ళ వెనకాల తిరుగుతూనే ఉంది.

ఇంటి ముందు కారు ఆగగానే బుచ్చిరాజు పరుగెత్తుకొచ్చాడు. నవ్వుతూ సొట్టలు పడిన వాడి బుగ్గలు షాంపేను బుడగల్లా ఎగురుతున్నాయి.

''ఏమిట్రా నీకు పిచ్చెక్కిందా అంటోంది గిరి'' అన్నాను.

''ఎవడి పిచ్చి వాడికానందం. ఒకరి ఆనందం మరొకరికి పిచ్చి. ఒరే! ఆ బెటర్‌సైట్ శాస్త్రిగారు కూడా పార్టీకి వచ్చారీవేళ. వెధవ్వేషాలు వేశావంటే నీ కళ్ళ జోడు లాగేసి నిన్నుకూడా డాన్స్ చేయమంటారు జాగ్రత్త!'' అన్నాడు బుచ్చి.

''డాన్సేమిటి ఆయన కళ్ళ డ్యాక్టరే కాకుండా డాన్సు మాస్టారు కూడానా'' అన్నాను.

''తర్వాత...'' అన్నాడు వాడు.

అందరం పార్టీ గదిలో చేరాం. నిలయ విద్వాంసులందరితో పాటు గజం బద్ద మింగేసినట్లు నిటారుగా కూర్చున్న శాస్త్రీజీ కూడా కనిపించారు. గ్లాసులు, సీసాలు గలగలా వచ్చేస్తున్నాయి.

ఎప్పుడూ లేనిది కవిత కూడా అక్కడికి వచ్చి అన్నీ అమరుస్తోంది.

పార్టీ మొదలు కాగానే మహిళ లిద్దరూ తుర్రుమన్నారు.

బుచ్చిరాజు సోడా మాత్రం తాగి ఆ 'నిషా'లో సోడా బుడగల్లా పేలుతున్నాడు. అస్తమానమూ నవ్వేస్తున్నాడు. మిగతా అందరూ కలిసి పెగ్గుకి పదిసార్లు నవ్వితే వాడు ఇరవై జోక్‌లు వేస్తున్నాడు. శాస్త్రీజీ సగర్వంగా అందరివైపూ చూస్తూ తన గొప్పతనాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఆయనని తాగమని నేను రిక్వెస్ట్ చేస్తే'' యధార్థవాదీ మందు విరోధీ! అన్నారు పెద్దలు. నాకు వేదాల్లోని సోమ రసం తప్ప మరో డ్రింక్ పడదు'' అని నేర్పుగా తప్పించుకున్నారు.

బుచ్చిరాజు జోకులతో నా కడుపు నిండిపోయింది మధ్యలో అందరూ మందులో మునుగీత కొడుతున్న అదను చూసి బుచ్చిరాజును బయటకు లాక్కెళ్ళి చెడామడా ప్రశ్నలు వేశాను.

''అంతా శాస్త్రీజీ దయరా! ఆయన కవితకు నేర్పిన ఎక్సర్‌సైజ్‌గొప్ప మిరకల్ చేసింది... తర్వాత చెప్తాలే'' అన్నాడు మురిపెంగా.

ఇంటికెళ్ళాక గిరిజ చెప్పింది. కవిత కళ్ళ ఎక్సర్‌సైజ్ తనూ చేసి చూపించింది. ''నడుమూ పై భాగం అటూ ఇటూ తిప్పాలి. చేతులు ఫ్రీగా ఒదిలేయాలి'' అంటూ చేసి చూపిస్తుంటేనూ, గిరిజ కళ్ళు చేపల్లా ఆడడం చూస్తుంటేనూ నాకు చెప్పలేని హాయి కలిగింది.

''కవితకు డాన్స్ నేర్పించారు కాని పెళ్ళయ్యాక ఇంట్లో ఎలా చేయడం అని సిగ్గుపడేదండీ. ఈ కళ్ళ ఎక్సర్ సైజు డాన్స్ కాదుగా అంచేత శ్రద్ధగా చేయడం మొదలెట్టింది. అది ఓ రోజున మీ ఫ్రెండ్ చూశాడుట. అంతే! ప్రేమలో పడ్డాడు.''

''గొప్ప పనేచేసింది. ఆ డాన్సేదో ముందే చేసి ఉంటే వాడి నవ్వుకి నిషేధం ప్రకటించేవాడు కాదుగా!''

''కవితకి అలాగని ఎలా తెలుస్తుంది చెప్పండి ఆయనకి ఆవిడ డాన్సు నేర్చుకున్నది కనుక తను అడక్కుండానే డాన్స్ చేస్తున్నట్లు నడవాలని ఉండేదిట. ఎవరికీ తెలీదు కాని మీ మగాళ్ళకి సిగ్గెక్కువండీ. అడిగితే పరువు నష్టం అనుకుంటారు. మగమహారాజులకి పెళ్ళాలు అన్నీ అమర్చిపెడితే చాలదు. రోజూ దొమ్మరాట కూడా ఆడాలని మనసు! ఎంత స్వార్థం''

KAMALA RESIDENCY
CLASSIC AND COMFORTABLE
A PERFECT LIFE STYLE!

PROPOSED KAMALA RESIDENCY AT K.T. ROAD, TIRUPATI by SRAVAN CONSTRUCTIONS (P) Ltd.,

FOUNDATION: R.C.C.footing for columns and C.R.S. masonary in cement mortar for foundation and basement

SUPER STRUCTURE: R.C.C. framed structure with brick walls in cement mortar.

DOORS: C.T.wood frames with commercial ply flush shutter

FINISHING: Plastering to ceiling and wall in cement mortar with smooth/ sponge finishing.

FIOORING: Ceramic tiles flooring of Standard Make

DADOING: Glazed tiles dadoing in toilets upto 5 feet height and above kitchen platform 2 feet height.

KITCHEN PLATFORM Black Granite Stone

PAINTING: Cement paint to ceiling and internal walls, snowcem to external walls and synthetic enamel paint to doors and windows.

ELECTRICAL: Concealed copper wiring with P.V.C. conducts and adequate fan and light points and 15A/5A power plugs. Provision for 3-phase connection with individual meter exhaust fans, common T.V. antenna and telephone point in each flat.

PLUMBING: Each toilet will be provided with I.W.C./ E.W.C. shower point and one wash basin. Concealed piping and fixtures of standard make.

WATER SUPPLY: Uninterrupted water supply from overhead tank and municipal water at a convenient point.



TYPICAL FLOOR PLAN
GROUND, FIRST, SECOND, THIRD & FOURTH FLOORS

Promoters
SRAVAN CONSTRUCTIONS Pvt. Ltd.,
502, K.T.ROAD, TIRUPATI-517501. TELEPHONES: (OFF) 50259, (RES) 28830